# 8 మే 2009 న వెలువరించబడిన గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానము తీర్పు యొక్క సంగ్రహము.

1. రాఘువన్ కమిటీ చేత చేయబడిన వివిధ సూచనలను వెంటనే అమలుపరచమని సర్వోన్నత న్యాయస్థానము ఆజ్ఞాపించింది. వాటిలో ఈ క్రింద తెలిపినవి ఉన్నాయి.
   - కౌన్సిలర్ లను నియమించడము వంటి చర్యలు చేపట్టడము ద్వారా నమ్మకము పెరిగేలా చేయడము, జూనియర్లు వచ్చిన ఒకటి లేదా రెండు వారముల తరువాత సీనియర్ విద్యార్థులు వచ్చేలా చేయడము; జాయింట్ సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ లు చేపట్టడము, 'ఫ్రెషర్ల' మరియు 'సీనియర్ల' జాయింట్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లను ప్రిన్సిపాల్/సంస్థ యొక్క హెడ్ లు అడ్రస్ చేయడము; పెద్ద స్థాయిలో సాంస్కృతిక, క్రీడా మరియు ఇతర క్రియా కలాపములను నిర్వహించడము; హాస్టల్ లలో ఉండే లెక్చరర్లు వాటిలోనే ఉండే విద్యార్థులతో కలిసి భోజనము చేసే అవకాశము కలిగించడము మొదలైనవి.
   - ప్రతి సంస్థ తప్పనిసరిగా ఒక రాగింగ్ వ్యతిరేక కమిటీ మరియు ఒక రాగింగ్ వ్యతిరేక స్క్వాడ్ ను కలిగి ఉండాలి. యూనివర్సిటీ యొక్క అనుబంధ విద్యా సంస్థలు మరియు దాని క్రింద పని చేసే ఇతర సంస్థల యొక్క పని తీరును గమనిస్తూ ఉండే ఒక రాగింగ్ మానిటరింగ్ సెల్ ను విశ్వ విద్యాలయములు కలిగి ఉండాలి. రాష్ట్ర విశ్వ విద్యాలయములలో ఛాన్సిలర్ ల స్థాయిలో ఒక మానిటరింగ్ సెల్ ఉండాలి.
   - వ్యాపార పరముగా నిర్వచించే హాస్టల్ లు మరియు లాడ్జ్ లు కాంపస్ బయట పెద్ద సంఖ్యలో ఉంటున్నాయి కాబట్టి అవి అన్నీ కూడా స్థానిక పోలీసు అథారిటీల వద్ద రిజిస్టర్ చేసుకోబడి ఉండాలి మరియు అలాంటి హాస్టల్ లు మొదలైన వాటిని మొదలు పెట్టడానికి తగిన అనుమతి మరియు రిజిస్ట్రేషన్ అనేవి ఆయా సంస్థల హెడ్ ల చేత తప్పనిసరిగా అనుమతి పొందిన తరువాతనే సాధ్యము అయ్యేలా ఉండాలి. స్థానిక పోలీస్ శాఖ, స్థానిక ఎడ్మినిస్ట్రేషన్ లు అలాగే స్థానిక అథారిటీలు రాగింగ్ నిర్వచనములోకి వచ్చే ఏ సంఘటనను అయినా సరే జాగ్రత్తగా గమనించవలసిన బాధ్యత కలిగి ఉంటాయి.
   - వార్డెన్లు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి కనుక వారు తప్పనిసరిగా టెలీఫోన్ లో మరియు మరే ఇతర కమ్యూనికేషన్ పద్ధతిలో కానీ అందుబాటులో ఉండాలి. అలాగే, సంస్థ హెడ్ యొక్క, టీచర్ల, రాగింగ్ వ్యతిరేక కమిటీ సభ్యుల యొక్క, జిలా మరియు సబ్-డివిజినల్ అథారిటీల యొక్క ఫోన్ నంబర్లను కూడా అందుబాటులో ఉంచడము ద్వారా అవసరములో ఉన్నవారు అత్యవసర పరిస్థితులలో ఉన్నవారు సహాయము పొందగలిగే వీలు కల్పించాలి.

- ప్రతి విద్యా సంవత్సరము ప్రారంభములో బ్రోచర్లు లేదా బుక్ లెట్/లీఫ్ లెట్ లను ప్రతి ఒక్క విద్యార్థికి ఇవ్వాలి. తద్వారా వారు ఎలాంటి రాగింగ్ చర్యలకు పాల్పడకుండా లేదా ప్రోత్సహించకుండా ఉండేలా చూడాలి మరియు రాగింగ్ నియంత్రణ చర్యలు మరియు రిడ్రెస్ వంటి పద్ధతులను వాటిలో బ్లూ ప్రింట్ చేసి ఉంచవలసి ఉంటుంది."
- ప్రతి విద్యా సంస్థలో కూడా తమ హాస్టల్ లలో ఒక ఫుల్ టైమ్ వార్డెన్ ఉండేలా చూడాలి, అతను/ఆమె పూర్తి సమయము హాస్టల్ లోనే ఉండేలా కానీ లేదా కనీసము అక్కడకు దగ్గరలో ఉన్న ప్రాంతములో కానీ ఉండేలా చూసుకోవలసి ఉంటుంది.

2. డాక్టర్.రాజ్ కచ్రూ సూచించిన విధముగా ఒక సెంట్రల్ క్రైసిస్ హాట్ లైన్ మరియు రాగింగ్ వ్యతిరేక డేటా బేస్ లను అభివృద్ధి చేసే పనిలో మానవ వనరుల అభివృద్ధి శాఖ, భారత ప్రభుత్వము, యూజీసీ, ఎంసిఐ, ఏఐసీటీఈ ల  సలహాలతో మరియు ఇతర అలాంటి నియంత్రణ సంస్థలు ఉన్నాయి అని గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానము తెలిపింది. గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానముఈ క్రింది వివరములు కూడా తెలిపింది:
   - ప్రజల యొక్క నమ్మకమును పెంచడము కొరకు మరియు రాఘవన్ కమిటీ కు మరియు రెగ్యులేటరీ బాడీలకు నాన్ కాంప్లియన్స్ సమాచారమును అందించడము కొరకు డేటా బేస్ ను మానిటరింగ్ చేయవలసిన బాధ్యతను ఒక ప్రైవేట్ ఏజెన్సీ కు అందించబడినది. ఈ ఏజెన్సీ ను యూనియన్ ఆఫ్ ఇండియా వెంటనే నామినేట్ చేస్తుంది.
   - ప్రతి విద్యార్థి మరియు ఆమె/అతని తల్లి తండ్రులు/సంరక్షకులు సంతకము చేసిన వాంగ్మూలములు లేకుండా డేటా బేస్ క్రియేట్ చేయబడుతుంది, ఏ వాంగ్మూలములను ఎలక్ట్రానిక్ గా స్టోర్ చేయాలి మరియు ఎందులో ప్రతి విద్యార్థి యొక్క వివరములు ఉంటాయి అనే విషయములు ఉంటాయి.
   - ఆ డేటా బేస్ వారు అందుకున్న రాగింగ్ ఫిర్యాదుల రికార్డ్ యొక్క ఫంక్షన్ గా కూడా పని చేస్తుంది, వాటి స్థితిని కూడా తెలుపుతుంది మరియు వాటిని ముందుకు తీసుకుని వెళుతుంది.

3. గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానము యూజీసీ చేత చేయబడిన రాగింగ్ నిరోధమునకు చేయబడిన నియములను ఏఐసీటీఈ, ఎంసిఐ, డీసీఐ, ఎస్ సీ ఐ  మొదలైన అన్ని ఇతర రెగ్యులేటరీ బాడీస్ పాటించి తీరాలి అని ఆజ్ఞాపించింది;

4. అమన్ కచ్రూ మరణమునకు కారణము అయిన సంఘటన ఇప్పటికే తయారు చేయబడిన సూత్రములు మరియు మార్గదర్శక సూత్రములు కూడా సరిపోయేలా లేవు అని స్పష్టముగా తెలిపింది అని గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానముఅంగీకరించింది. కాబట్టి గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానము ఈ నియమములను గట్టిగా అమలు చేయాలి అని మరియు అలా అమలు చేయని సంస్థల హెడ్ లకు, రాగింగ్ నియంత్రణకు సమయానుకులముగా స్పందించని వారికి మరియు రాగింగ్ చేసే విద్యార్థులకు, అందుకు ప్రోత్సహించిన వారికీ తీవ్రమైన శిక్షలు అమలు జరపబడాలి అని సర్వోన్నత న్యాయస్థానముఆజ్ఞాపించింది. పెనాల్టీగా వేసే శిక్షలతో పాటుగా అలాంటి సంస్థల హెడ్ లకు/యాజమాన్య సభ్యులకు/ రాగింగ్ ఫిర్యాదుల పట్లా, పరిస్థితి పట్ల సున్నితముగా కాకుండా లేదా మానవత్వము లేకుండా స్పందించిన నాన్ టీచింగ్ స్టాఫ్ మొదలైన వారు అందరకు వ్యతిరేకముగా శాఖల వారీగా తనిఖీ చేయడము కొరకు కమిటీలు వేయబడతాయి;

5. కేవలము విద్యార్థులు మాత్రమే కాకుండా టీచర్లు కూడా రాగింగ్ వలన జరిగే చెడు పట్ల సున్నితముగా స్పందించాలి అని మరియు దానిని నియంత్రించడము కొరకు కృషి చేయాలి అని గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానము అన్నది. ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, సెక్యూరిటీ గార్డ్ లు మొదలైన నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా రాగింగ్ వలన జరిగే చెడు పట్ల మరియు దాని వలన వచ్చే ఫలితముల పట్ల సున్నితముగా స్పందించాలి.

6. తమ విద్యా సంస్థలో పని చేస్తున్న అందరు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ అంటే కాంటీన్ నడపడము కొరకు ఉద్యోగము లోకి తీసుకోబడిన కాంట్రాక్ట్ లేబర్ వద్ద నుంచి, వార్డ్ స్టాఫ్ లేదా పారిశుద్ధ్యము కొరకు ఉన్న వారు లేదా భవనములు మరియు తోటల నిర్వహణ కొరకు ఉన్నవారు మొదలైన అందరు ఉద్యోగుల వద్ద నుంచి ఆమె/అతను తాను గమనించిన ఏ రకమైన రాగింగ్ చర్యను అయినా సరే తన దృష్టికి వెంటనే తీసుకుని వస్తాను అని ఒక అండర్ టేకింగ్ ను తప్పనిసరిగా ఆ సంస్థ/శాఖ యొక్క హెడ్ తీసుకోవలసి ఉంటుంది. అలా తెలిపిన స్టాఫ్ సభ్యులకు మెచ్చుకోలుగా వారి సర్వీస్ రికార్డ్ కు బలము చేకూర్చేలా సర్టిఫికెట్లను అందించడము వంటి వాటిని అమలు చేయవలసి ఉంటుంది.

7. క్రొత్తగా చేరిన విద్యార్థుల యొక్క తల్లి తండ్రులు/సంరక్షకులు ఏ రకమైన రాగింగ్ సంఘటన జరిగినా సరే వెంటనే ఆ సంస్థ హెడ్ దృష్టికి తీసుకుని రావడము తమ బాధ్యత అని భావించాలి అని గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానముతెలిపింది.

8. ఎస్ హెచ్ ఓ / ఎస్ పి  జర్సిడిక్షన్ లోకి వచ్చే ఏ ఉన్నత విద్యాలయము అయినా సరే ఆ పరిధిలోకి వచ్చే చోట ఎలాంటి రాగింగ్ జరగకుండా బాధ్యత వహించాలి మరియు అలాంటి సంఘటనలు ఏమైనా జరిగితే వాటిని చక్కగా పరిష్కరించాలి. ఒకసారి సెంట్రల్ డేటా బేస్/క్రైసిస్ హాట్ లైన్ పని చేయడము మొదలు పెడితే ఆ కాలేజీ ఏ ఎస్ హెచ్ ఓ / ఎస్ పి  లోకి వస్తుందో దానిని ఆ హాట్ లైన్ స్టాఫ్ కాంటాక్ట్ చేస్తుంది, అప్పుడు ఆ ఎస్ హెచ్ ఓ / ఎస్ పి  ఆ సంఘటనతో ప్రభావవంతముగా డీల్ చేస్తుంది మరియు క్రైసిస్ హాట్ లైన్ స్టాఫ్ మరియు/లేదా స్వయం ప్రతిపత్తి కలిగిన మానిటరింగ్ ఏజెన్సీతో కమ్యూనికేట్ చేస్తుంది. దీని ద్వారా రాగింగ్ గురించిన సంఘటనలను భయము లేకుండా మరియు ఆలస్యము కాకుండా రిపోర్ట్ చేసే నమ్మకమును మరియు ధైర్యమును పెంచుతుంది.

9. ఒకసారి డేటా బేస్/క్రైసిస్ హాట్ లైన్ పని చేయడము మొదలు పెడితే, సంస్థ హెడ్ ల పైన పెనల్ ఫలితములను కలపడము కొరకు రాష్ట్ర ప్రభుత్వము తమ రాగింగ్ వ్యతిరేక నియమములను మరింత చక్కగా మార్చుకోవచ్చు అని గౌరవనీయమైన సర్వోన్నత న్యాయస్థానము తెలిపింది.